www.aksharadarbar.com
సోమవారం 27, మే 2024

అక్షర దర్బార్

voice of the people

తెలుగు దినపత్రిక వరంగల్ | సంచిక :96 | సంపుటి :02 | పేజీలు : 04 | వెల : 05

పోలింగ్ ప్రశాంతం

- ఓటెత్తిన పట్టభద్రులు
- పలుచోట్ల డబ్బు పంపిణీ
- ఓటు హక్కు వినియోగించుకున్న వీఐపీలు
- పోలింగ్ పరిశీలించిన ఉన్నతాధికారులు
- జిల్లా కేంద్రాలకు చేరిన బ్యాలెట్ బాక్సులు

వరంగల్- ఖమ్మం - నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్ సోమవారం ప్రశాంతంగా జరిగింది. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 4 గంటల వరకు కొనసాగింది. ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాలోని పట్టభద్రులైన ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి రాజీనామాతో ఈ ఉప ఎన్నిక వచ్చిన విషయం తెలిసిందే. వరంగల్ - ఖమ్మం- నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గం నుంచి 52 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. - అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి

02

ప్రక్షాళన దిశగా ఎంజీఎం

సూపరింటెండెంట్ బదిలీకి ప్రతిపాదన

- ఆ స్థానాన్ని ఆశిస్తున్న పలువురు ప్రొఫెసర్లు
- అదృష్టాన్ని పరీక్షించుకోవడానికి రంగంలోకి
- అవకాశం ఇప్పించాలని పెద్దలను కలుస్తున్న డాక్టర్లు
- గతంలో ఈ కుర్చీలో పనిచేసిన మాజీలు సైతం గురి
- క్లీన్ చీట్ ఉన్న వ్యక్తికే పగ్గాలు దక్కే ఛాన్స్

02

ఉత్తర తెలంగాణలో పెద్దాసుపత్రిగా పేరొందిన మహాత్మాగాంధీ స్మారక (ఎంజీఎం) ఆస్పత్రిని ప్రక్షాళన చేసే దిశగా రేవంత్ రెడ్డి సర్కార్ అడుగులు వేస్తోంది. గూడుకట్టుకున్న సమస్యలను పరిష్కరించి ఈ ఆస్పత్రిని గాడిన పెట్టాలనే కృత నిశ్చయంతో ముందుకు వెళ్తుంది. ఈ క్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ మార్పు ప్రతిపాదన తాజాగా తెరపైకి వచ్చినట్లు తెలుస్తోంది. ఎంజీఎం సూపరింటెండెంట్ గా నియమించేందుకు సమర్థుడైన ప్రొఫెసర్ కోసం ప్రభుత్వ అన్వేషణ మొదలైనట్లు సమాచారం. ఈనేపథ్యంలో ఎంజీఎం సూపరింటెండెంట్ గా పనిచేయడానికి అవకాశం కలిగిన ప్రొఫెసర్లలో పలువురు సూపరింటెండెంట్ కుర్చీ కోసం ప్రయత్నాలు ప్రారంభించినట్లు తెలిసింది. ఇందులో భాగంగా ప్రభుత్వం నుంచి తమకు ఎంజీఎం సూపరింటెండెంట్ గా అవకాశం ఇప్పించాలని కోరుతూ ప్రభుత్వంలోని పెద్దల ద్వారా సిఫారసులు చేయిస్తున్నట్లు తెలిసింది. దీంతో ప్రస్తుతం సూపరింటెండెంట్ కుర్చీ కోసం పోటీ పెరిగినట్లు సమాచారం. గతంలో ఎంజీఎంలో పనిచేసిన డాక్టర్లలోనూ కొందరు సూపరింటెండెంట్ కుర్చీపై కన్నేసినట్లు తెలుస్తోంది. ఈ స్థానం దక్కించుకోవడానికి ఎవరికి వారు తమ ప్రయత్నాల్లో మునిగిపోయారు. వివిధ మార్గాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలను కలిసి సూపరింటెండెంట్ గా తమకు అవకాశం ఇప్పించాలని కోరుతున్నట్లు సమాచారం. ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా క్లీన్ చీట్ ఉన్న ప్రొఫెసర్ కే ఎంజీఎం ఆసుపత్రి సూపరింటెండెంట్ గా అవకాశం లభించనుందని తెలుస్తోంది.

– అక్షర దర్బార్, ఎంజీఎం ఆస్పత్రి

68.65 శాతం పోలింగ్

వరంగల్- ఖమ్మం -నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నిక నియోజక వర్గం మొత్తంలో 463839 ఓటర్లు ఉండగా 120576 మహిళా ఓటర్లు 197868 పురుష ఓటర్లు, ఇతరులు 01, మొత్తం కలిపి 3,18,445 మంది ఓటర్లు ఓటు వేశారు. 12 జిల్లాల వ్యాప్తంగా కలుపుకొని ఎమ్మెల్సీ ఎన్నికల్లో 68.65 పోలింగ్ శాతం నమోదైంది. జిల్లా వారీగా సిద్దిపేటలో 69.82, జనగామలో 71.60, హనుమకొండలో 71.21, వరంగల్ లో 70.84, మహబూబాబాద్ లో 69.52, ములుగులో 74.54, భూపాలపల్లిలో 69.16, భద్రాద్రి కొత్తగూడెంలో 68.05, ఖమ్మంలో 65.54, యాదాద్రి భువనగిరిలో 67.45, సూర్యాపేటలో 70.62, నల్గొండలో 66.75, శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు.

రాష్ట్ర అధికారిక చిహ్నంపై చర్చ

తెలంగాణ రాష్ట్ర అధికారిక చిహ్నంలో మార్పుపై సోమవారం చర్చించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారింలోకి వచ్చినప్పటి నుంచే చిహ్నంలో మార్పులు తీసుకువస్తారనే చర్చ జరుగుతోంది. ఈ క్రమంలో రాష్ట్ర రాజధానిలో ముఖ్యమంత్రి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రకారుడు రుద్రరాజేశంతో చర్చించారు. ల్యాప్ టాప్ లో చిహ్నం వివరాలు, మార్పులు చేస్తే ఏ విధంగా ఉంటుందో నమూనా చిత్రాలు చూపిస్తూ సీఎంకు చిత్రకారుడు వివరించారు. – అక్షర దర్బార్, హైదరాబాద్

పిడిసిల్లలో దారుణం

- విద్యుదాఘాతంతో అమ్మమ్మ, వనువడి మృతి
- బట్టలు ఆరేస్తుండగా ఘటన

04

ప్రక్షాళన దిశగా ఎంజీఎం..

- సూపరింటెండెంట్ బదిలీకి ప్రతిపాదన
- ఆ స్థానాన్ని ఆశిస్తున్న పలువురు ప్రొఫెసర్లు
- అదృష్టాన్ని పరీక్షించుకోవడానికి రంగంలోకి
- అవకాశం ఇప్పించాలని పెద్దలను కలుస్తున్న డాక్టర్లు
- గతంలో ఈ కుర్చీలో పనిచేసిన మాజీలు సైతం గురి
- క్లీన్ చీట్ ఉన్న వ్యక్తికే పగ్గాలు దక్కే ఛాన్స్

అక్షర దర్బార్, ఎంజీఎం ఆసుపత్రి : ఉత్తర తెలంగాణలో పెద్దాసుపత్రిగా పేరొందిన మహాత్మ గాంధీ స్మారక (ఎంజీఎం) ఆసుపత్రిని ప్రక్షాళన చేసే దిశగా రేవంత్ రెడ్డి సర్కార్ అడుగులు వేస్తోంది. గూడుకట్టుకున్న సమస్యలను పరిష్కరించి ఈ ఆసుపత్రిని గాడిన పెట్టాలనే కృత నిశ్చయంతో ముందుకు వెళ్తుంది. ఈ క్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ మార్పు ప్రతిపాదన తాజాగా తెరపైకి వచ్చినట్లు తెలుస్తోంది. ఎంజీఎం సూపరింటెంట్ గా నియమించేందుకు సమర్థుడైన ప్రొఫెసర్ కోసం ప్రభుత్వ అన్వేషణ మొదలైనట్లు సమాచారం. ఈనేపథ్యంలో ఎంజీఎం సూపరింటెండెంట్ గా పనిచేయడానికి అవకాశం కలిగిన ప్రొఫెసర్లలో పలువురు సూపరింటెండెంట్ కుర్చీ కోసం ప్రయత్నాలు ప్రారంభించినట్లు తెలిసింది. ఇందులో భాగంగా ప్రభుత్వం నుంచి తమకు ఎంజీఎం సూపరింటెండెంట్ గా అవకాశం ఇప్పించాలని కోరుతూ ప్రభుత్వంలోని పెద్దల ద్వారా సిఫారసులు చేయిస్తున్నట్లు తెలిసింది. దీంతో ప్రస్తుతం సూపరింటెండెంట్ కుర్చీ కోసం పోటీ పెరిగినట్లు సమాచారం. గతంలో ఎంజీఎంలో పనిచేసిన డాక్టర్లలోనూ కొందరు సూపరింటెండెంట్ కుర్చీపై కన్నేసినట్లు తెలుస్తోంది. ఈ స్థానం దక్కించుకోవడానికి ఎవరికి వారు తమ ప్రయత్నాల్లో మునిగిపోయారు. వివిధ మార్గాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలను కలిసి సూపరింటెండెంట్గా తమకు అవకాశం ఇప్పించాలని కోరుతున్నట్లు సమాచారం. ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా క్లీన్ చీట్ ఉన్న ప్రొఫెసర్ కే ఎంజీఎం ఆసుపత్రి సూపరింటెండెంట్ గా అవకాశం లభించనుందని తెలుస్తోంది.

ఎప్పుడూ ఏదో సమస్య

ఎంజీఎం ఆసుపత్రిలో పేషెంట్లను ఎప్పుడూ ఏదో ఒక సమస్య వేధిస్తూనే ఉంది. గతంలో ఆక్సిజన్ కొరత, వెంటిలేటర్ల సమస్య రాష్ట్ర వ్యాప్తంగా చర్చకు దారితీశాయి. రోగులను ఎలుకలు కొరికిన సంఘటనలను ప్రజలు ఇంకా మరిచిపోలేదు. ఉద్యోగుల సమస్య, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు సరిగ్గా అందకపోవడంపై పలు మార్లు ఉన్నతాధికారులకు వినతులు సమర్పించారు. కొద్ది రోజుల క్రితం ఆసుపత్రిలో నూతనంగా స్టాఫ్ నర్సులు కొలువు సంపాదించారు. వీరికి వేతనాలు అందించడానికి ఆసుపత్రి కార్యాలయ సిబ్బంది ముప్పుతిప్పలు పెట్టారు. విషయం వివాదం కావడంతో అధికారులు అప్పటికప్పుడు చొరవ తీసుకుని జీతాలు వచ్చేలా చూశారు. పిల్లల వార్డు, కార్డియాలజీ తదితర విభాగాలపై బాధితులు అసంతృప్తి వ్యక్తం చేసిన సంఘటనలు కోకొల్లలు. తాజాగా కొద్ది రోజుల క్రితం ఎంజీఎంలో దాదాపు ఐదు గంటల పాటు కరెంట్ నిలిచిపోవడం వివాదాస్పదమైంది. వేసవిలో గంటల తరబడి కరెంట్ లేకపోవడం పట్ల రోగులు, వారి సహాయకులు పెద్ద ఎత్తున ఆగ్రహం వ్యక్తం చేశారు. వేడిలో చిన్న పిల్లలు వార్డులో ఉండటం తల్లిదండ్రులు భయాందోళనలకు గురయ్యారు. ఈ సంఘటనపై ప్రతిపక్షాలు తీవ్ర విమర్శలు చేశాయి. ప్రభుత్వం సైతం కరెంట్ పోవడాన్ని సీరియస్ గా తీసుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా సంఘటనపై ఆరా తీశారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి సీఎం ఫోన్ చేసి వివరాలు తెలుసుకున్నారు. సీఎం ఆదేశాల మేరకు నాయిని ఆసుపత్రిని సందర్శించారు. రెండు గంటల పాటు ఆసుపత్రిలో పర్యటించి క్షేత్రస్థాయిలో అన్ని విభాగాల పరిస్థితిని నాయిని తెలుసుకున్నారు. ఎంజీఎంపై నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్యమంత్రికి నివేదించినట్లు తెలిసింది. దీనిపై 24గంటల్లో నివేదిక ఇవ్వాలని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా ఆదేశాలు ఇచ్చారు. వారంలోగా అన్ని ఆసుపత్రుల పరిస్థితిపై నివేదిక ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ క్రమంలో ఆసుపత్రిని ప్రక్షాళన చేస్తేనే గాడిలో పడుతుందనే ఆలోచనకు ప్రభుత్వం వచ్చినట్లు సమాచారం. అందులో భాగంగా మొదట సూపరింటెండెంట్ ను మార్చాలనే నిర్ణయానికి వచ్చినట్లు విశ్వసనీయమైన సమాచారం.

కుర్చీ కైవసానికి...

ప్రభుత్వ ఆలోచన తెలుసుకున్న ప్రొఫెసర్లలో పలువురు చక్రం తిప్పుతున్నారు. తమకు తెలిసిన కాంగ్రెస్ నేతల ద్వారా ప్రభుత్వ పెద్దల దృష్టిలో పడి కుర్చీని కైవసం చేసుకోవడానికి అన్ని రకాల ప్రయత్నాలు సాగిస్తున్నట్లు తెలిసింది. ఇప్పటికే పలువురు ప్రొఫెసర్లు చట్టసభల్లోని సభ్యులను ఆశ్రయించి తమ గురించి చెప్పుకున్నట్లు సమాచారం. ప్రధానంగా జనరల్ సర్జరీ, అనస్థీషియా విభాగం ప్రొఫెసర్ల పేర్లు పరిశీలనకు వచ్చినట్లు తెలిసిందే. రాష్ట్రంలో కొత్తగా మెడికల్ కాలేజీలు ఏర్పాటుచేయడంతో ఆయా కాలేజీలకు ప్రిన్సిపాల్ లుగా, ఆయా ఆసుపత్రులకు సూపరింటెండెంట్లుగా వైద్యులను ప్రభుత్వం నియమించింది. ఆ స్థానాల్లో విధులు నిర్వహిస్తున్నవారు స్థిరపడటంతో కొత్తగా ఎంజీఎంకు రావాలనే ఆలోచనపై సంశయిస్తున్నారు. సూపరింటెండెంట్ గా చేయాలనే ఆలోచన చాలా మందికి ఉన్నప్పటికి తమ మనసులోని మాటను బయటకు చెప్పడం లేదు. పదవి పొందడం ఒక ఎత్తైతే.. సమర్థవంతంగా పాలన అందించి సీటు కాపాడుకోవడం ప్రొఫెసర్లకు సవాలే. ఎంజీఎం సూపరింటెండెంట్ ను మార్చే ఆలోచన ఆసుపత్రి సిబ్బందికి సైతం తెలవడంతో చర్చనీయాంశమైంది.

పోలింగ్ ప్రశాంతం

- ఓటెత్తిన పట్టభద్రులు
- పలుచోట్ల డబ్బు పంపిణీ
- ఓటు హక్కు వినియోగించుకున్న వీఐపీలు
- పోలింగ్ పరిశీలించిన ఉన్నతాధికారులు
- జిల్లా కేంద్రాలకు చేరిన బ్యాలెట్ బాక్సులు

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి: వరంగల్ – ఖమ్మం – నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్ సోమవారం ప్రశాంతంగా జరిగింది. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 4 గంటల వరకు కొనసాగింది. ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాలోని పట్టభద్రులైన ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి రాజీనామాతో ఈ ఉప ఎన్నిక వచ్చిన విషయం తెలిసిందే. వరంగల్ – ఖమ్మం– నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గం నుంచి 52 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. వీరిలో ప్రధాన రాజకీయ పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థులు తీన్మార్ మల్లన్న, ఏనుగుల రాకేష్ రెడ్డి, గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి మధ్య త్రిముఖ పోటీ జరిగింది.

అభ్యర్థులు తీన్మార్ మల్లన్న, రాకేష్ రెడ్డి, గుజ్జుల ప్రేమేందర్ రెడ్డితోపాటు శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్, వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు పి ప్రావిణ్య, సిక్తా పట్నాయక్, ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్ రెడ్డి, కడియం శ్రీహరి, పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్, దివ్యంగుల ఆర్థిక సహకార సంస్థ మాజీ చైర్మన్ కే వాసుదేవ రెడ్డి తదితరులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుతో పాటు ఇతర ఎమ్మెల్యేలు, కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నేతలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటింగ్ సరళిని పరిశీలించారు.

68.65 శాతం పోలింగ్

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి : వరంగల్–ఖమ్మం–నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో మొత్తంలో 4,63,839 ఓటర్లు ఉండగా 1,20,576 మహిళా ఓటర్లు, 1,97,868 పురుష ఓటర్లు, ఇతరులు 01, మొత్తం కలిపి 3,18,445 మంది ఓటర్లు ఓటు వేశారు. 12 జిల్లాల వ్యాప్తంగా కలుపుకొని ఎమ్మెల్సీ ఎన్నికల్లో 68.65 పోలింగ్ శాతం నమోదైంది. జిల్లాల వారీగా సిద్ది పేటలో 69.82, జనగామలో 71.60, హనుమకొండలో 71.21, వరంగల్ లో 70.84, మహబూబాబాద్ లో 69.52, ములుగులో 74.54, భూపాలపల్లిలో 69.16, భద్రాద్రి కొత్తగూడెంలో 68.05, ఖమ్మంలో 65.54, యాదాద్రి భువనగిరిలో 67.45, సూర్యాపేటలో 70.62, నల్గొండలో 66.75 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు.

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా వివిధ పోలింగ్ కేంద్రాలను సందర్శించి క్షేత్రస్థాయిలో పరిశీలించి బందోబస్తుపై పోలీస్ అధికారులకు సూచనలు చేశారు.

డబ్బు పంపిణీ

పోలింగ్ కొనసాగుతున్న సమయంలో ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థుల మద్దతుదారులు కొందరు పట్టభద్రులైన ఓటర్లలో పలువురికి డబ్బు పంచటం కనబడింది. ప్రధానంగా రెండు ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థుల మద్దతుదారులు ఉమ్మడి వరంగల్, ఖమ్మం నల్గొండ జిల్లాలోని పలుచోట్ల ఒక్కో ఓటరుకు రూ.500 చొప్పున నగదును పంపిణీ చేశారనే ఆరోపణలు వచ్చాయి. ఈ పంపిణీ ఆరోపణలపై ఎన్నికల అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించటం విమర్శలకు తావిచ్చింది. హనుమకొండలో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న కొంతమందితో కలిసి ఓ పోలింగ్ కేంద్రంలోని వెళ్ళటం వివాదానికి దారి తీసింది. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్, సీసీ కెమెరాల ద్వారా ఆయా జిల్లాలోని కలెక్టర్ కార్యాలయం నుంచి ఎన్నికల అధికారులు పోలింగ్ ను పరిశీలించారు. పోలింగ్ ముగిశాక సాయంత్రం 4 గంటల తర్వాత ఎన్నికల అధికారులు, సిబ్బంది బ్యాలెట్ బాక్స్ లను ఆయా జిల్లా కేంద్రానికి పోలీసు బందోబస్తు మధ్య చేర్చారు. జూన్ 5న ఈ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు జరగనుంది.

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక
వరంగల్
సోమవారం
27.05.2024

నర్సంపేటలో ఓటేసేందుకు బారులు తీరిన పట్టభద్రులు

పోలింగ్ సరళిని పరిశీలిస్తున్న సీపీ అంబర్ కిషోర్ ఝా

పోలింగ్ సరళిని పరిశీలిస్తున్న ఎస్పీ కిరణ్ ఖరే

పోలింగ్ సరళిని పరిశీలిస్తున్న కలెక్టర్ భవేష్ మిశ్రా

నర్సంపేటలో ఓటింగును పరిశీలిస్తున్న రాణా ప్రతాప్ రెడ్డి

ముగిసిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ బైపోల్

ఓటేసేందుకు బారులు తీరిన గ్రాడ్యుయేట్లు

పోలింగ్ సరళిని పరిశీలించిన అధికారులు

అక్షర దర్బార్ జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల శాసనమండలి ఉప ఎన్నిక పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి భవేశ్ మిశ్రా తెలిపారు. జిల్లాలో 8 వేల మంది పురుషులు, 4,535 మంది మహిళలు ఓటు హక్కు నమోదు చేసుకున్నారని, వారిలో 5,446 మంది పురుషులు, 3,223 మంది మహిళలు మొత్తం 8,669 మంది తమ ఓటు హక్కు వినియోగించుకోగా 69.16 శాతం పోలింగ్ నమోదైనట్లు ఆయన తెలిపారు. ఎన్నిక ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా జరగడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేస్తూ ఎన్నిక ప్రక్రియ నిర్వహణలో భాగస్వాములైన ప్రతి ఒక్కరిని ఆయన అభినందించారు.

పోలింగ్ సరళిని పరిశీలించిన ఎస్పీ కిరణ్ ఖరే

భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రంలో పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల భద్రతా ఏర్పాట్లను పరిశీలించి, అక్కడ పోలింగ్ విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బందికి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే పలు సూచనలు చేశారు. ఇదిలా ఉండగా జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయగా, ప్రశాంత వాతావరణంలో పోలింగ్ ప్రక్రియ ముగిసింది.

తీన్మార్ గెలుపు ఖాయం : ఎమ్మెల్యే గండ్ర

భూపాలపల్లి జిల్లా కేంద్రంతో పాటు మండలాల్లో ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ సరళిని సోమవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పరిశీలించారు. తీన్మార్ మల్లన్న గెలుపు ఖాయమని, భూపాలపల్లి నియోజకవర్గం నుండి భారీ మెజారిటీ మల్లన్నకు రాబోతున్నదని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర

భూపాలపల్లి నియోజకవర్గంలోని గోరికొత్తపల్లి, రేగొండ, భూపాలపల్లి, చిట్యాల, టేకుమట్ల మండలాల్లోని పోలింగ్ కేంద్రాలను భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణరెడ్డి పరిశీలించారు. మాజీ ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ నేత కేతిరెడ్డి వాసుదేవారెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు ఉన్నారు.

ఓటేసిన గండ్ర గౌతంరెడ్డి దంపతులు

భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నికలో భాగంగా సోమవారం జీఎమ్ఆర్ఎమ్ ట్రస్ట్ జనరల్ సెక్రటరీ, బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు గండ్ర గౌతమ్ రెడ్డి ఆయన సతీమణి వైశాలిని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ఓటేసిన గౌతంరెడ్డి దంపతులు

నర్సంపేటలో పోలింగ్ ప్రశాంతం

అక్షర దర్బార్, నర్సంపేట : వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్ర ఎమ్మెల్సీ ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా ముగిశాయి. నియోజకవర్గంలో 50.15శాతం ఓటింగ్ నమోదైంది. ప్రత్యేక వాహనాల్లో పోలింగ్ బాక్స్ లను నర్సంపేట ఆర్డీవో కార్యాలయానికి తరలించి అక్కడి నుండి నల్గొండ జిల్లాకి తరలించే పని చేపట్టారు.

మండలాల వారీగా...

దుగ్గొండి మండలంలో 72.97 శాతం, చెన్నారావుపేటలో 70.40శాతం, నల్లబెల్లిలో 69.45శాతం, ఖానాపురంలో 75.74 శాతం, నర్సంపేట రూరల్ 72.68 శాతం, నెక్కొండలో 71.90శాతం, నర్సంపేట పట్టణంలో అత్యధికంగా 69శాతం పోలింగ్ నమోదైంది.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన సీపీ

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి : వరంగల్– ఖమ్మం– నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి సోమవారం జరిగిన పోలింగ్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పరిశీలించారు. ఆత్మకూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, మట్టెవాడ, హనుమకొండ పోలీస్ స్టేషన్ల పరిధిలోని ఇస్లామియా కాలేజీ, కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని పోలింగ్ కేంద్రాలను సీపీ పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో పోలీస్ బందోబస్తు, పోలింగ్ జరుగుతున్న తీరును పోలీస్ కమిషనర్ స్థానిక పోలీస్ అధికారులను, పోలింగ్ కేంద్రాల అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ములుగులో ప్రశాంతం..

అక్షర దర్బార్, ములుగు : ములుగు జిల్లాలోని ఎటునాగారంలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్. మొత్తం 1125 ఓటర్లకు గానూ 901 మంది ఓటు హక్కును వినియోగించుకున్నట్లు ప్రొసీడింగ్ అధికారి తెలిపారు.

భూపాలపల్లిలో పోలింగును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గండ్ర

ఓటేసిన గ్రాడ్యుయేట్లు

పోలింగ్ సరళిని పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర

చెన్నారావుపేటలో బందోబస్తు నిర్వహిస్తున్న ఎస్సై

ఏజెంట్ గా మాజీ ఎమ్మెల్యే పోదెం

అక్షర దర్బార్, భద్రాచలం : వరంగల్–ఖమ్మం–నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానికి సోమవారం జరిగిన పోలింగ్ లో ఆసక్తికరమైన సంఘటన చోటుచేసుకుంది. ఏఐసీసీ స్థాయిలో పార్టీలో మంచి గుర్తింపు ఉన్న మాజీ ఎమ్మెల్యే పోదెం వీరయ్య బూత్ ఏజెంట్ గా బాధ్యతలు నిర్వహించడం చర్చనీయాంశమైంది. దుమ్ముగూడెంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలోని 229వ బూత్ లో కాంగ్రెస్ పార్టీ ఏజెంట్ గా పనిచేసి కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు. గత శాసనసభ ఎన్నికల్లో దుమ్ముగూడెం ప్రాంతంలో తనకు ఆశించిన స్థాయిలో ఓట్లు రాలేదు. దీంతో కార్యకర్తల్లో ధైర్యం నింపి ఉత్సాహపరిచేందుకు బూత్ ఏజెంట్ గా పనిచేయడానికి సంకోచించలేదు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు అధిక ఓట్లు పడేలా ఆయన కృషి చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి విజయం కోసం తన వంతుగా శ్రమించి పార్టీ శ్రేణుల్లో భరోసా నింపారు.

దుగ్గొండిలో ఓటేసేందుకు భారులు తీరిన ఓటర్లు

గుడుంబా తయారీ ముడి సరుకు పట్టివేత

కిరాణ వ్యాపారితోపాటు పలువురుపై కేసులు నమోదు

అక్షర దర్బార్, మల్హర్ : మండలంలోని పెద్దతూండ్ల,దుబ్బపేట గ్రామాల్లో అక్రమంగా గుడుంబా తయారీ,విక్రయాలు,ముడి సరుకుల అమ్మకాల జోరుగా సాగుతున్నాయనే సమాచారం మేరకు కాటారం ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎక్సైజ్ శాఖ అధికారులు విస్తృతంగా వాహనాల తనిఖీలు చేపట్టారు.ఈ తనిఖీల్లో 16 లీటర్ల గుడుంబా ఓ ద్విచక్ర వాహనంపై తరలిస్తుండగా పట్టుకున్నట్లుగా తెలిపారు ద్విచక్ర వాహనంపై రవాణా చేస్తూ పట్టుబడినవారిని లోతుగా విచారించగా,వారిచ్చిన సమాచారం ప్రకారం నాటు సారా తయారీలో ఉపయోగించు ఈస్ట్ ప్యాకెట్లు,పంచదారను పెదతుండ్ల గ్రామంలో గల కిరాణ షాపు

గుడుంబా ముడిసరుకును పట్టుకున్న పోలీసులు

యందు అమ్మినట్లుగా తెలపగా, అట్టి కిరాణ షాపు యందు విస్తృతంగా తనిఖీలు నిర్వహించినట్లుగా పేర్కొన్నారు ఈ తనిఖీల్లో 56 ప్యాకెట్ల ఈస్ట్ , ఒక్కో ప్యాకెట్ 500 గ్రాములతో మొత్తం 28 కిలోలు కలదని, 17 బ్యాగుల చక్కెర , ఒక్కో బ్యాగు 50 కిలోలతో మొత్తం 850 కిలోల చక్కెర మొత్తం రూ 1.20 లక్షల ముడిసరుకులు స్వాధీనం చేసుకొన్నట్లుగా తెలిపారు. గుడుంబా రవాణ చేసిన, అమ్మిన మరియు తయారీ కోసం వాడే ముడి సరుకును విక్రయించిన వ్యక్తులు అజ్మీరా సమ్మయ్య, అట్టెం రాజేందర్, కిరాణం ద్వారా సరఫరా దారుడు రెవెల్లి సంతోష్ ముగ్గురిపై కేసు నమోదు చేసి వారి వద్ద నుండి రెండు సెల్ ఫోన్లు, ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నట్లుగా తెలిపారు.ఈ దాడుల్లో కాటారం ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ టి.నరేందర్, సబ్ సబ్ ఇన్స్పెక్టర్ బి.కిష్టయ్య, హెడ్ కానిస్టేబుల్ రామ్ చందర్, కానిస్టేబుళ్లు వెంకట్ రాజు, కోటేశ్వర్ , రామకృష్ణ పాల్గొన్నారు.

రాష్ట్ర అవతరణ ఉత్సవాలకు భారీ ఏర్పాట్లు

అక్షర దర్బార్, హైదరాబాద్ః , జూన్ రెండో తేదీన తెలంగాణ రాష్ట్ర అవతరణ ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. జూన్ 2 వ తేదీన ఉదయం గన్ పార్క్ లోని అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ రాష్ట్ర సాధన అమరులకు రాష్ట్ర ముఖ్యమంత్రి నివాళులు అర్పించిన అనంతరం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించే కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ ఏర్పాట్లపై సోమవారం సచివాలయంలో వివిధ శాఖల కార్యదర్శులు, ఉన్నతాధికారులతో సీఎస్ శాంతి కుమారి సమీక్ష సమావేశం నిర్వహించారు. డీజీపీ రవీ గుప్తా, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శులు దాన కిషోర్, శైలజా రామయ్యర్, శ్రీనివాస రాజు, జీ.ఏ.డీ కార్యదర్శి రఘునందన్ రావు తదితర అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ.. పరేడ్ గ్రౌండ్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర గీతాన్ని ఆవిష్కరించడంతో పాటు, సందేశం ఉంటుందన్నారు. సాయంత్రం 7 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు ట్యాంక్ బండ్ పై రాష్ట్రంలోని అన్ని కళారూపాలతో పెద్ద ఎత్తున కార్నివాల్ నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. శిక్షణ పొందుతున్న 5000 మంది పోలీస్ అధికారులు బ్యాండ్ తో ప్రదర్శన ఉంటుందన్నారు. ట్యాంక్ బండ్ పై దాదాపు 80 స్టాళ్లను ఏర్పాటు చేసి హస్త కళలు, చేనేత, స్వయం సహాయక బృందాల చే తయారు చేసిన పలు వస్తువుల లతో పాటు నగరంలోని పేరొందిన హోటళ్ళచే ఫుడ్ స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే పిల్లలకు పలు క్రీడలతో కూడిన వినోద శాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ట్యాంక్ బండ్ పై పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యే అవకాశమున్నందున వారికి ఏవిధమైన ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ట్యాంక్ బండ్ పై సాంస్కృతిక ప్రదర్శనల అనంతరం ఆకర్షణీయమైన బాణసంచా ప్రదర్శన, లేజర్ షో ఏర్పాటుచేశామని శాంతి కుమారి వివరించారు. రాష్ట్ర అవతరణ సందర్భంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో అడిషనల్ డీజీ సంజయ్ కుమార్ జైన్, ఆర్టీసీ ఎండీ సజ్జనార్, నగర పోలీస్ అదనపు కమిషనర్, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ హనుమంత రావు, ఎస్పీడీసీఎల్ ఎండీ ముషారఫ్, హెచ్ఎండీఏ అడిషనల్ కమిషనర్ ఆమ్రపాలి కాటా తదితర అధికారులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్ తో ఇద్దరి మృతి

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : బట్టలు ఆరేస్తుండగా వైరుకు విద్యుత్ సరఫరా జరగడంతో విద్యుత్ షాకుకు గురై అమ్మమ్మ మనవడు మృతి చెందిన విషాద సంఘటన మొగుళ్ళపల్లి మండలం పిడిసిల్లలో సోమవారం జరిగింది వివరాల్లోకి వెళితే చిట్యాల మండలం వెంకట్రావు పల్లి (సి) గ్రామానికి చెందిన ముడతనపల్లి రామలక్ష్మి (60) తన కూతురి ఇంటికి మొగుళ్లపల్లి మండలం పిడిసిల్ల గ్రామానికి వెళ్ళింది సోమవారం బట్టలు ఉతికి దండెం వైరుపై బట్టలు ఆరవేస్తున్న క్రమంలో దండెం వైరకు విద్యుత్ సరఫరా జరిగి రామలక్ష్మి విద్యుత్ షాక్ కు గురైంది తన అమ్మమ్మ విద్యుత్ షాక్ కు గురైన విషయాన్ని గమనించిన మనవడు దుంప సాయి చరణ్ (15) తన అమ్మమ్మను కాపాడే ప్రయత్నంలో ఆమె నుండి దండెం వైర్ ను పక్కకు తొలగించే క్రమంలో సాయి చరణ్ కూడా విద్యుత్ షాక్ గురై అమ్మమ్మ మనవడు ఇరువురు అక్కడికక్కడే మృతి చెందారు ఈ మేరకు సాయి చరణ్ తండ్రి దుంప సుధాకర్ ఫిర్యాదు మేరకు మొగుళ్లపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కరెంట్ షాక్ తో మృతి చెందిన అమ్మమ్మ, మనవడు

గోదారిలో అడ్డదారి

- నదిలో అడ్డుకట్టేసి ఇసుక తోడుతున్న ఘనులు
- పట్టించుకోని అధికారులు

అక్షర దర్బార్, ములుగు : మల్లూరులోని ఇసుక క్వారీలో గోదారికి అడ్డు కట్టడానికి నిబంధనకు విరుద్ధంగా పొలాల్లోని మట్టి తీసి అదే మట్టిని ట్రాక్టర్ల ద్వారా తీసుకొచ్చి గోదారి నది ప్రవాహానికి అడ్డంగా పోసి ఇసుక క్రేన్ ద్వారా తోడుతున్నారు. ఇంత జరుగుతున్నా అధాకారులు మాత్రం చోధ్యం చూస్తున్నారని ప్రజలు వాపోతున్నారు.

ఫెడరల్ బ్యాంక్ నూతన భవనంలో కి మార్పు

వరంగల్, ఖాతాదారుల సౌకర్యార్థం వరంగల్ లోని గోపాలస్వామి గుడి వద్ద వున్న ఫెడరల్ బ్యాంక్ ను పోచమ్మ మైదాన్ లోని నూతనంగా నిర్మించిన మాక్స్ ఫ్యాషన్ భవనంలోకి మార్చినట్లు మేనేజర్ రియాజుద్దీన్ తెలిపారు. సోమవారం ఉదయం నూతన భవనంలో ఏర్పాటుచేసిన ఫెడరల్ బ్యాంక్ కార్యాలయం ను ఐఎఫ్ఏస్ అధికారి భీమానాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖాతాదారులకు అన్ని రకాల సేవలు అందించాలని సూచించారు. ఫెడరల్ బ్యాంక్ ఏరియా హెడ్ సాయి కృష్ణ మాట్లాడుతూ అన్ని రకాల రుణాలు తక్కువ వడ్డీ కే ఇస్తామని తెలిపారు. బ్యాంక్ శాఖ తో పాటుగా ఏటీఎం , సేఫ్టీ లాకర్ సిస్టమ్ ను ప్రారంభించారు.ఈ కార్యక్రమం లో చార్టెడ్ అకౌంటెంట్ సత్యనారాయణ పూజారి,మొహమ్మద్ అలీ,ఖాతాదారులు పాల్గొన్నారు.

జ్యోతి ప్రజ్వళన చేస్తున్న మేనేజర్

3నుంచి 'పది' సప్లమెంటరీ పరీక్షలు

అక్షర దర్బార్, హైదరాబాద్: జూన్ 3 నుంచి పదో తరగతి అడ్వనాస్ట్ సప్లమెంటరీ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఎస్సెస్సీ బోర్డు ప్రకటించింది. వచ్చే నెల 13 వరకు పరీక్షలు కొనసాగుతాయి. రాష్ట్ర వ్యాప్తంగా 51,237 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. 170 కేంద్రాలు ఏర్పాటు చేశారు. పరీక్షల నిర్వహణ ప్రత్యేకాధికారులకు బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వేడుకలు

అక్షర దర్బార్, హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి దశాబ్ది కాలం గడుస్తున్న సందర్భంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించాలని ఆపార్టీ అధినేత కేసీఆర్ నిర్ణయించారు. జూన్1న సాయంత్రం 7గంటలకు గన్ పార్క్ అమరవీరుల స్థూపం నుండి ట్యాంక్ బండ్ వరకు క్యాండిల్ ర్యాలీ నిర్వహించనున్నారు. అమరులకు పుష్పాంజలి ఘటించి ఘననివాళి అర్పిస్తారు. రెండో తేదీన తెలంగాణ భవన్ లో కేసీఆర్ అధ్యక్షతన దశాబ్ది ముగింపు సభ నిర్వహించనున్నారు. 3న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాల్లో తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ముగింపు వేడుకలు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా పార్టీ జెండా, జాతీయ జెండాను ఎగురవేస్తారు.